# అడల్ట్స్ ఓన్లీ!

A

శ్రీకాంత్‌కి ఆ పల్లె వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. పచ్చటి పొలాలు, వాటి మీద నుంచి వచ్చే పైరుగాలి, అరమరికలు లేకుండా కబుర్లు చెప్పుకుంటూ పనులకు సాగిపోయే పల్లె ప్రజలు, శ్రీకాంత్‌కి ఎంతో సంతోషంగా ఉంది.

దాదాపు ఐదు సంవత్సరాల తరువాత తన సొంత ఊరిలో, పుట్టినగడ్డ మీద కాలు మోపాడు. తనకెంతో ఆత్మీయులు, తన రాకకోసం ఎదురుచూస్తారన్న ఉ...ా, మదిలో వింత అనుభూతులు కలిగిస్తోంది.

పండగ రోజులు కావడంతో ఆ పల్లెటూరి కన్నెపిల్ల సొగసులు సంతరించుకుని, చూసేందుకు రెండు కళ్లూ చాలవన్నట్టుగా ఉంది.

పల్లెటూళ్ళో పుట్టినా, శ్రీకాంత్‌ని అక్క శ్యామల, తానే తల్లీతండ్రి అయి పెంచి, పట్నంలో చదివించి, అమెరికా పంపింది.

అక్క అంటే శ్రీకాంత్‌కి వల్లమాలిన ప్రేమ. తల్లి, తండ్రి లేని లోటు తెలియకుండా పెంచింది. బావ రంగనాథం కూడా బావమరిదిని ప్రేమతో దగ్గరకు తీసాడు.

అక్క కూతురు హంస అంటే శ్రీకాంత్‌కి ఇష్టంతోపాటు విపరీతమైన జాలి కూడా.

ఉదయభానుడి లేలేత కిరణాలు అప్పుడే ధరణిని ఆక్రమిస్తున్నాయి. పచ్చని దేహచ్ఛాయతో మెరుస్తున్న శ్రీకాంత్ ఆ పల్లె ప్రజలకు సినిమా హీరోలా కనిపిస్తున్నాడు.

ఇంటిని సమీపిస్తున్న కొద్దీ శ్రీకాంత్‌లో చెప్పలేని ఆనందం ఎందుకో సన్నగా కళ్ళల్లో కన్నీటిపొర, అక్కపట్ల అనురాగపు తడి, అక్కతో మాట్లాడగలనా అనుకున్నాడు.

ఇంటి ముందు బండి ఆగేసరికి, ముగ్గుల్లో రంగు నింపుతున్న హంసలేఖ తలెత్తి చూసింది.

శ్రీకాంత్‌ని చూసేసరికి ఎక్కడలేని సిగ్గు ముంచుకొచ్చింది.

పైకి దోపిన పరికిణీ కుచ్చెళ్ళు కిందకు దింపి ఒక్క అంగలో వంటింట్లో తల్లి దగ్గరకు పరుగుతీసింది.

శ్రీకాంత్ ఒక్కక్షణం హంసను పోల్చుకోలేకపోయాడు. తను వెళ్ళేసరికి అప్పుడే వల్లెవాటు వేస్తున్న హంస, నిండు పరువాలతో, అందమైన బాపు బొమ్మలా తయారైంది.

అతని కళ్ళకు హంస ఒక ముద్దబంతిపువ్వులా, అందమైన సంక్రాంతి ముగ్గులా కనిపించింది.

''ఏరా! బావున్నావా? ఏంటి రేపు వస్తానన్నావ్? ఇవాళే దిగావు'' అక్క శ్యామల నవ్వుతూ బండి దగ్గరకు వచ్చింది.

ఎస్. లలిత

''మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేద్దామని, బావ ఏరి?'' ఆప్యాయంగా అక్క చేతిని నొక్కుతూ అడిగాడు.

''ఇప్పుడే స్నానానికి వెళ్ళారు. ఎంత దిష్టి తగిలిందో! ఏమో! రంగమ్మ ఎర్రనీళ్ళు పట్రా'' శ్యామల హడావిడి మొదలు పెట్టింది.


పాలేరుని పిలిచి సామాను లోపల పెట్టమని పురమాయించింది.

రంగమ్మ తెచ్చిన ఎర్రనీళ్ళు దిష్టితీసి తమ్ముడిని తానే చేయిపట్టుకుని లోనికి తీసుకువెళ్ళింది.

★★★

చాలా రోజుల తరువాత, రంగనాథం ఇల్లు నవ్వుల హరివిల్లే అయింది. శ్రీకాంత్ రాక ఆ ఇంటిల్లిపాదిని సంతోషంతో ముంచెత్తింది. హంసకి అయితే మావయ్యని చూస్తే కలిగిన ఆనందం ఇంత అంతా కాదు.

## వెన్నెల మాటాడునా!



హంస అణువణువు అందంతో నింపిన ఆ దేవుడు, మాట మాత్రం ఇవ్వలేదు. అందుకే శ్రీకాంత్‌కి ఆమె అంటే జాలి.

పండగ భోజనం తల్చుకుంటేనే శ్రీకాంత్‌కి నోరూరుతోంది. అక్క చేతి వంట అమృతాన్ని తలదన్నేలా ఉంటుందంటాడు.

శ్రీకాంత్‌కి ఇష్టమైన వంటలన్నీ చేసింది. పులిహోర, పరమాన్నం, బొబ్బట్లు, గుత్తివంకాయ కూర, గోంగూరపచ్చడి, పప్పుపులుసు, రకరకాల వంటకాలను చూస్తుంటేనే శ్రీకాంత్ వాటిని

తిన్నంత సంబరంగా ఉంది.

అన్ని వంటకాలు మధ్యలో పెట్టుకుని, అందరూ భ జనానికి కూర్చున్నారు.

శ్రీకాంత్, అమెరికా విశేషాలు, వేషభాషలు చెప్తూ స్తున్నాడు.

శ్యామల, తమ్ముడికి కొసరి కొసరి తినిపిస్తోంది. తిం న్న బొబ్బట్లకి, కమ్మని నెయ్యి రాని తమ్ముడి కంచంలో వేసింది.

"అక్కా, ఇంక చాలు, ఇప్పటికిది ఆరోది. అన్నం ద్దా" వారించాడు శ్రీకాంత్.

"తిను నాయనా, ఐదేళ్ళ తిండి అంతా ఈ నా గు రోజుల్లో లాగించెయ్" నవ్వుతూ అన్నాడు రంగనాథం.

"మీకేం, మీరలాగే అంటారు. చిన్నప్పట్నించి వీణ్ణి కళ్ళల్లో పెట్టుకుని పెంచాను. అక్కడ ఏం తిన్నాడో, ఏమో" శ్యామల ఆప్యాయంగా మ్ముడ్ని చూస్తూ అంది.

"వాడేం చిన్నవాడు కాదు. వాడికి కావలసినవి డు చేసుకుని తినగలడు" అన్నాడు మళ్ళీ రంగనాథం.

ఈ లోపల స్వీట్‌తో నోరంతా తియ్యగా అయ్యేసరి కొద్దిగా ఆవకాయ చప్పరించాడు శ్రీకాంత్.

ఆ ఘాటుకి ఒక్కసారి పొలమారింది. గొంతులో ఒ రే మంట కళ్ళలో నీళ్ళు.

ప్రక్కనే ఉన్న హంస లేచి, ఎడం చేత్తో శ్రీకాంత్ త కొట్టి, నీళ్ళందించింది.

అంత దగ్గరగా వచ్చి మావయ్య నోటికి గ్లాసు అం స్తుంటే, ఆమె ఎద శ్రీకాంత్ భుజాలకు తాకింది.

వెన్నకన్నా మెత్తగా ఉంది ఆమె ఎద. శ్రీకాంత్‌కి ఏద ంత హాయి, మళ్ళీ మళ్ళీ ఆ స్పర్శ కావాలనిపించింది.

ఇదేమీ గమనించని హంస, మావయ్య సర్దుకోగా మళ్ళీ భోజనం చేయటంలో మునిగిపోయింది.

★★★

భోగి రోజు శ్రీకాంత్ అక్క, బావ, హంసతో కలిసి డికి వెళ్ళాడు.

శ్యామల ఊరంతా, శ్రీకాంత్ తన కూతురి మెడలో తాళి కట్టబోతున్నాడని టాం, టాం వేసింది.

హంస మనస్సూ, మావయ్య తనవాడు కావాలని ఉబలాటపడసాగింది. చెప్పలేదు కనుక, ప్రేమంతా కన్నుల్లో కురిపిస్తూ, అతనికి దగ్గరగా తిరగసాగింది.

రంగనాథం మాత్రం వాడికి ఒక్కమాట చెప్పి, పెళ్ళికి ఏర్పాట్లు చేసుకుందాం అన్నాడు.

"వాడు నా తమ్ముడండీ, వాణ్ణి నా గుండెల మీద వేసుకుని పెంచాను. నా మాట కాదనడు.." ఘంటాపదంగా చెప్పింది శ్యామల.

పెంచిన మమకారం, కన్నప్రేమకన్నా గొప్పదంటారు. అందుకే శ్యామలకి, తమ్ముడి పట్ల అంత విశ్వాసం. అదే మాట శ్రీకాంత్‌తో అంది.

"ఏరా! ఈ ఏడన్నా పెళ్ళి చేసుకుంటావా? లేదా? ఈడొచ్చిన పిల్లను ఎన్నాళ్ళు ఇంట్లో ఉంచుకోము. అసలే ఇది పల్లెటూరు.."

అక్క శ్యామల, హంస తనమీద పెట్టుకున్న ఆశలు శ్రీకాంత్‌కి తెలిసినవే. అయినా మాటలు రాని హంసని చేసుకుని, దేశం కాని దేశంలో ఉండటం కష్టం అనుకున్నాడు శ్రీకాంత్.

తన క్లాస్‌మేట్ స్వప్న తనంటే ప్రేమ పెంచుకుంది.

చదువు, అందం ఉన్న స్వప్న తనకి తగిన భాగస్వామి అని నిర్ణయించుకుని, అక్క అంగీకారం కోసమే ఇండియా వచ్చాడు.

అయితే అక్క పట్ల అభిమానం హంస అంటే జాలి ఉండటంతో, తన మనస్సులో మాట చెప్పలేకపోయాడు.

ఇపుడు అక్క అడిగేసరికి చెప్పక తప్పలేదు.

"అక్కా! నీ మనస్సు నొప్పించాననుకోకపోతే ఒక్క విషయం. హంస అంటే నాకెంతో యిష్టం. కానీ, మాటలు రాని బొమ్మతో దేశం కాని దేశంలో కాపురం చేయడం కష్టం. మీరంతా నామీద ఎన్ని ఆశలు పెట్టుకున్నారో నాకు తెలుసు. కానీ ఎప్పటికైనా మీకు చెప్పాల్సిందేగా" మనసులో మాటలు చెప్పేశాడు శ్రీకాంత్.

నిర్మొహమాటంగా చెప్తున్న శ్రీకాంత్ ఒక్కొక్క మాట, శ్యామల గుండెల్లో బాకుల్లా దిగాయి. అయితే రంగనాథం మాత్రం భార్యని ఏమీ మాట్లాడనీకుండా వేరే గదిలోకి తీసుకుని వెళ్ళాడు.

హంస కళ్ళల్లో అయితే కడలి తరంగాలూరాయి. బాధని మునిపంటితో నొక్కిపెట్టి, పెరట్లో జాజిపందిరి కిందకు వెళ్ళిపోయింది.

శ్రీకాంత్ ఒక్కడే, ఆ గదిలో ఒంటిస్తంభపు మేడలా మిగిలిపోయాడు.

★★★

శ్యామలకు భర్త ఎలా నచ్చచెప్పాడో కానీ, మళ్ళీ తమ్ముడి దగ్గర ఆ ప్రసక్తి తేలేదు.

హంస కూడా, ఏ బాధా లేనట్టే తిరుగుతోంది. రంగనాథం అయితే ఊళ్ళో పండగ సంబరాల గురించి చెప్పి, వాతావరణం తేలిక పరచటానికి ప్రయత్నిస్తున్నాడు.

అన్నతమ్ముళ్ళు, అక్కచెల్లెళ్ళు చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి, రక్తసంబంధాన్ని మరిచి కక్షలు పెంచుకుంటున్న ఈ రోజుల్లో, మనస్సు కోసే నిర్ణయం తను తీసుకున్నా ఏ విధమైన వేధింపులు, సాధింపులు లేకుండా, తనతో మామూలుగా మసలే అక్క, బావ, హంస ఎంతో ఉన్నతులుగా కనిపించారు.

తను తీసుకున్న నిర్ణయం సరి అయినది కాదేమో

---

సెక్స్ మ్యూజియం ఏమిటని ఆశ్చర్యపోయే బదులు, వీలైతే, ఓసారి న్యూయార్క్ వెళ్లి రండి. లేకపోతే ఇది చదివి సంతోషించ వచ్చు. న్యూయార్క్‌కు చెందిన కోటీశ్వరుడు డేనియల్ గ్లుగ్

## సెక్స్ మ్యూజియం

సెక్స్‌మ్యూజియం ప్రారంభిస్తానని బాహాటంగా స్టేటిమెంట్ ఇచ్చేశాడు.

ఈ మ్యూజియంలో ప్రపంచ భాషల న్నింటిలో వచ్చిన సెక్స్‌కు సంబంధించిన బుక్స్, శిల్పాలను సేకరించి పెడతారు. సెక్స్‌కు సంబంధించిన ప్రతీ అంశం ఆ మ్యూజియంలో శృంగారాత్మకంగా కనిపిస్తుంది. సెక్స్ సమస్యలకు సమాధానాలు చెప్పే నిపుణులను కూడా అక్కడికి రప్పించే ఉద్దేశం వుందిట.



క్యా బాత్ హై!

– విరాజి

అనిపించింది శ్రీకాంత్‌కి.

పండుగరోజు పెరట్లో జామచెట్టుకింద. వారు మంచం మీద పడుకుని ఆలోచనల్లో మునిగిపోయాడు.

"శ్రీ, నేను బావ అలా ప్రెసిడెంట్‌గారి కి వెళ్ళొస్తాం. నీకు ఆకలి వేస్తే భోజనం చెయ్యి. హంస ఇంట్లోనే ఉంది" అంది శ్యా ల.

శ్రీకాంత్ లేచి కూర్చుని అలాగే అన్నట్టు లూపాడు.

సంధ్య చీకట్లు ముసురుకుంటున్నాయి. పక్షుల కిల కిల రావాలతో పెరడంతా సందడిగా ఉంది.

శ్రీకాంత్‌కి హంస ఎక్కడా కనిపించకపో సరికి, ఆమె బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు.

హంస తన గదిలో పందిరి మంచం పై బోర్లా పడుకుని, తదేకంగా ఓ ఫోటో వంక చూస్తోంది.

ఆ భంగిమలో హంస మరింత అం గా ఉంది. పొడవైన జడ మంచం అంచును దాటి క్రిందకి వేళాడుతోంది.

రెండుకాళ్ళు పైకి పెట్టుకోవడం వలన పై కాలు జారిన ముదురు ఆకుపచ్చ పట్టు పరికిణీతో, కాంట్రాస్ట్‌గా, తెల్లగా మెరుస్తు కాళ్ళు. ఎత్తుగా ఇసుక తిన్నెల్లా ఉన్న పిరుదులు, శ్రీకాంత్‌లో మన్మథ తాపాన్ని గిస్తున్నాయి. జారిన పైటనించి దోరవయస్సు అందాలు కవ్విస్తుంటే, ఒక్క ఉదు వెళ్ళి ఆమె వెనకగా, తనూ ఆ ఫోటో వంక చూసాడు.

తన ఫోటోతో మాటలకందని భావాలు క్తం చేస్తున్న హంస అందాలు, కోరిక జ్వాలలు రేపుతుంటే, అపుడే వెనక్కి తిరిగిన ంస కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి.

హంస సడెన్‌గా తిరిగేసరికి, శ్రీకాంత్‌కి మె శరీరం తగిలి, బాలన్స్ తప్పి హంస మీదకు ఒరిగిపోయాడు.

విశాలమైన వక్షస్థలం, బలమైన భుజా , గరుకుగా తగిలిన గడ్డం. హంసకి ఎంతో హాయిగా, తీయగా ఉంది. వేడి త వెన్నెలా, కోరికతో మనస్సు రగలసాగింది.

శ్రీకాంత్ పరిస్థితి అంతే. ముందు రోజు ంస ఎద స్పర్శ నిముష, నిముషం అతనికి కోరిక రగులుస్తూనే ఉంది. ఈ రోజు త దగ్గరగా ఉన్న కన్నెపిల్ల, అందాల భరిణె, మరింక ఆగలేకపోయాడు.

తన పెళ్ళి నిర్ణయం కూడా మర్చి, హ ని పొదవి పట్టుకుని అలాగే మంచం మధ్యకు జరిగాడు.

అతని వెచ్చని ఊపిరికి హంసలో నవనాడ లా నదీ ప్రవాహాలే అయ్యాయి.

శ్రీకాంత్ తన బాహువుల్లో గువ్వపిట్టలా ఒగిన హంస పెదవులను తన స్వంతం చేసుకున్నాడు.

ఇరువురి పెదవుల సరాగాలకు, హంస ళ్ళు అరమోడ్పులయ్యాయి. హంస నుంచి, మంచి రెస్పాన్స్ రావటంతో, అదే గ్రీ సిగ్నల్‌గా భావించి, ఆమె తనువంతా ముచ్చటైన ముద్దులతో నింపసాగాడు.

హంసకైతే, తన తనువంతా మంచు ముద్ద స్వైర విహారం చేస్తున్నట్టుగా ఉంది. కోరిక సెగలై, పొగలై వారిద్దరినీ కమ్మేసింది.

హఠాత్తుగా వీధి తలుపు చప్పుడుకి ఈ లోకంలోకి వచ్చారు.

హంస గబగబా లేచి, బట్టలు సరిచేసుకుని తలుపు తీయడానికి వెళ్ళింది.

శ్రీకాంత్ తన గదిలోకి జారుకున్నాడు.

★★★

కనుమ పండుగ రోజు, బొమ్మల కొలువుకి ఊళ్ళో అందరినీ పేరంటానికి పిలిచింది హంస.

రంగు రంగుల పట్టుచీరలతో పడతులు, కన్నెసొగసులు కనువిందు చేసే లంగా, ఓణీలతో కన్నెపిల్లలు పేరంటానికి వచ్చారు.

ఆంధ్రుల ట్రెడిషనల్ డ్రెసెస్ ఫాషన్ పెరేడ్ పెడితే, అన్ని ప్రైజులు తమ ఊళ్ళో వాళ్ళకే వస్తాయనిపించింది శ్రీకాంత్‌కి.

వచ్చిన వాళ్ళంతా శ్రీకాంత్‌ని చూసి, హంస అదృష్టానికి ఆనందించారు.

అంతా వచ్చి వెళ్ళేసరికి రాత్రి పది గంటలు దాటాయి. భోజనాలు ముగించి అక్క, బావ, ప్రెసిడెంట్‌గారింటికి వెళ్ళారు.

ముందురోజు అనుకోకుండా జరిగిన మధురమైన కలయిక, వారిద్దరికి ఎంతో ఆనందాన్ని కలిగించింది.

మళ్ళీ ఇప్పుడు ఏకాంతం దొరికేసరికి, శ్రీకాంత్‌కి మన్మథబాణాలు తగిలి, మళ్ళీ రసమయ జగత్తులోకి వెళ్ళాలనిపిస్తోంది.

హంస మాత్రం. మావయ్య సుఖానికి తను అడ్డురాకూడదు అనుకుంది. తన నిర్ణయాన్ని చెప్పదల్చుకుంది.

పూలసజ్జలోంచి బంతిపూలు తీసుకుని, హాల్‌కి మధ్యగా, మోకాళ్ళమీద కూర్చుని, తన మదిలో భావాలు శ్రీకాంత్ ముందుంచింది.

"నీకు నచ్చిన వాళ్ళని పెళ్ళి చేసుకో. మనిద్దరి కలయిక ఒక మధురస్మృతిగా నా మదిలో నిక్షిప్తం చేసుకుంటాను. నేను ఇలాగే ఉండిపోతాను."

శ్రీకాంత్ ఆమె నిర్ణయానికి ఆశ్చర్యపోయాడు. ఒక మాటరాని బొమ్మ, తన భావాలను వ్యక్తం చేసిన తీరు ఆశ్చర్యపరచినా, అతనికి గుండెను పిండినంత బాధ కలిగించింది.

అక్క, బావల ఆత్మీయానురాగాలను, హంస స్వచ్ఛమైన ప్రేమను కాదని, తను ఎవరి మెడలోనో తాళి కట్టి సుఖపడగలడా?

అనుకోకుండా జరిగిన తొందరపాటుని, హంస ఎవరికి చెప్పకపోయినా, తను ఆత్మవంచన చేసుకుని స్వప్నతో సవ్యంగా కాపురం చేయగలడా?

స్వప్నకి చదువు, అందం, ఆస్తి ఉంది. ఎవరో ఒకరు పెళ్ళి చేసుకుంటారు. కానీ హంసకి తనే లోకం. అందుకే తప్పని తెలిసినా, సర్వస్వం అర్పించింది. వేరొకరిని పెళ్ళాడినా ఆమె సుఖపడలేదు.


ముఖ్యంగా మంచి మనసులున్న, ఆ మమతల కోవెలకు దూరంగా ఉండటానికి ఆ కోవెల్లోని మనుషుల్ని నొప్పించటానికి శ్రీకాంత్ మనస్సంగీకరించలేదు.

తలవంచుకుని కూర్చున్న హంసను, వంగి పైకి లేవదీసి తన గుండెలకు హత్తుకున్నాడు.

"హంసా నీ స్థానం ఇక్కడ. నాకు నువ్వే కావాలి. వెన్నెల మాట్లాడుతుందా? చల్లదనాలు కురిపిస్తుంది. వెన్నెలంటి నీ చల్లని చూపులు, జీవితాంతం నా స్వంతం కావాలి" తన్మయంగా అన్నాడు.

మావయ్య తన మీద జాలితో అన్నాడేమో అని, హంస తదేకంగా అతని వంక చూసింది.

నిర్మలమైన శ్రీకాంత్ చూపులు, అతను నిజమే చెప్తున్నాడనిపించింది. అవ్యక్తమైన ఆనందపారవశ్యంతో, అలాగే శ్రీకాంత్ కళ్ళలోకి చూస్తూండిపోయింది.




"ఏయ్! ఏవిటా పరధ్యానం. నిన్నటి శిక్ష మళ్ళీ వేయనా" మరింత గట్టిగా హత్తుకుంటూ, చిలిపిగా అన్నాడు శ్రీకాంత్.

హంస చటుక్కున దూరం జరిగి, అన్నీ పెళ్ళైన తరువాతే అంటూ, బొమ్మల కొలువులో పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు వంక చూపిస్తూ సంజ్ఞ చేసింది.

శ్రీకాంత్ కళ్ళలో పెళ్ళిపందిరి, పూలపల్లకి, మల్లెల పట్టెమంచం వరసగా కనిపించి, హంస పొందుకోసం, ప్రేమకోసం తహతహలాడసాగాయి. ★